## జాతకం

నేను 02-10-1977లో రాత్రి 10-05 ని॥లకు జన్మించాను. నేనే ఏ రత్నం ధరించాలి? నా రాశి, నక్షత్రం, లగ్నం తెలిపి నా వివాహ సమయం చెప్పండి.

– జె.శ్రీనివాసు, తణుకు

మీది రోహిణీ నక్షత్రం 2వ పాదం, వృషభరాశి, వృషభలగ్నం. మీకు ప్రస్తుతం గురువులో శని నడుస్తున్నది. 2012 నుండి 2014 వరకు గురువులో దశ మొదలు. అది వివాహ

# మీ జన్మలగ్నమే మీ కోపానికి కారణం

సమయం. ముందుగా పచ్చ, నీలం కలిపి కుడిచేతి మధ్య వేలికి ధరించి, పడమర ద్వారం లేకుండా చూసుకోండి.

★★★

నా పుట్టినతేది 29-09-1964 ఉదయం 7-15 ని॥ (సుమారుగా). నా వృత్తి, వైవాహిక జీవితం ఎలా వుంటాయి?

– రాపోలు సత్యన్నారాయణ, పాలకుర్తి

మీది ఆరుద్ర నక్షత్రం 4వ పాదం, మిధునరాశి, కన్యాలగ్నం. ప్రస్తుతం బుధ దశలో కుజ అంతర్ధశ నడుస్తున్నది. అర్ధాష్టమ శని 2009 నుంచి 2012 మే నడిచింది. అన్ని విషయాలలో జాగ్రత్త అవసరం. మీరు డైమండ్ ఎడమచేతి మధ్యవేలికి (11 సెంట్లు) ధరించి ఈశాన్య ద్వారం వదిలివేయాలి.

★★★

నా పుట్టిన తేది 12-08-1966, వివాహం ఎప్పుడవుతుంది?

– గంటి వేంకట సుబ్రహ్మణ్య శర్మ, అమలాపురం

మీరు పుట్టిన సమయం వ్రాయలేదు. చెప్పటం కష్టం!

★★★

తొందరపాటు కోపం ఎక్కువ. కోపంవల్ల అందరికి శత్రువు అవుతున్నాను. మంచి రెమిడీస్, ధరించవల్సిన రింగ్ తెలుపండి.

– సంపత్, హైదరాబాద్

మీరు పుట్టిన లగ్నం వల్ల కోపం చాలా తీవ్రంగా వుంది. ముందుగా అందర్నీ గౌరవించటం తప్పక ఆచరించాల్సింది. పెద్దవారికి మర్యాద ఇవ్వటం వల్ల వారి అశీస్సులు మీకు తప్పక అవసరం. అనవసర విషయాలలో తలదూర్చి మధ్యవర్తిత్వం నడపవద్దు.

★ ప్రతి మంగళవారం దేవాలయ సందర్శన 7 వారాలు

★ కనకపుష్యరాగం వెండిలో ఒక కెరెట్‌పైన.

★ 'దక్షణం' దిక్కు గృహానికి అనుకూలం కాదు.

★ పెద్దవారికి గౌరవం ఇవ్వాలి.

★ ప్రతిమాట మాట్లాడే ముందు ఒకటికి పదిసార్లు ఆలోచించి, మాట్లాడాలి.

★ మాటలు తక్కువగా మాట్లాడి ఎదురి వారిని ఎక్కువగా అర్థం చేసుకోవాలి.

★ తప్పక మీకు మంచి భవిష్యత్తు ఉంది.

★★★

పేరు: పద్మప్రకాష్, పుట్టినతేది: 01-07-1995
సమయం: సాయంత్రం, జన్మస్థలం: రాజమండ్రి
రాశి: వృశ్చికరాశి, అనూరాధ, జ్యేష్ట.
ప్రశ్న: నా ఆరోగ్యం గురించి చెప్పండి.

ప్రకాష్ గారూ! మీరు ఇచ్చిన వివరాల ప్రకారం మీది ఆశ్లేష, అనూరాధ కాదు అని గమనించగలరు. లేదా మీది అనూరాధ/ జ్యేష్ట అనకుంటే అప్పుడు మీరు ఇచ్చిన జన్మతేదీ వివరాలు తప్పు. ఇక మీ ఆరోగ్య విషయానికి వస్తే... మీకు అర్ధాష్టమ శని, శుక్ర/ శుక్ర దశ. ఆ శుక్రుడు అష్టమంలో వుండటం వలన 2014 దాకా జాగ్రత్తలు తీసుకోండి.

★ వాయువ్య దోషం ఉండకూడదు. అనగా వాయువ్యంలో తెగటం, పెరగటం, వీధిశూల, ఎంట్రన్స్, అన్నీ ఇబ్బందులే)

★ శని, గురు, శుక్ర జపాలు చేయించండి.

★ ప్రతి సోమవారం దేవాలయ సందర్శన చేయండి.

★ చేతికి ముత్యం, పచ్చ వుంటే తీసెయ్యండి.

★★★

పేరు: కరుణాకర్, స్థలము: మెదక్

మేడమ్‌గారూ! నేను టెన్త్ క్లాస్‌లో ఫస్ట్ క్లాస్‌లో పాస్ అయినాను. 2011లో ఇంటర్ మొదటి సంవత్సరం బైపీసీలో అన్ని సబ్జెక్ట్స్ ఫెయిల్ అయినాను. నాకు చదవు మీద ఇంట్రస్టు లేదు. ఐటిఐలో ఎలక్ట్రీషియన్ కోర్సు చేయాలని అనుకొనుచున్నాను.

నా పుట్టిన తేది ప్రకారం ఏ నక్షత్రం వస్తుంది. మంచి దశ వచ్చునా. ఏ పనిలో రాణి స్తాను. ఏ రత్నమును ధరించవలెను. దయ చేసి నా దిశ, దశ, నక్షత్రాలు అన్నియు వివరంగా తెలపగలరని కోరుచున్నాను. నాకు మనఃశాంతి లేదు. ఏ పని చేయలేకపోతున్నాను. మా తల్లిదండ్రులకు నేను వ్యతిరేకంగా ప్రవర్తించున్నాను. నేను పుట్టినపుడు జంజముతో అనగా ప్రేవులు మెడలో వేసుకొని పుట్టినాను అని నా తల్లిదండ్రులు చెప్పుచున్నారు. కావున దయ ఉంచి మీరు ఇచ్చే సలహాలు, సూచనలు తప్పక పాటించగలను. నాకు పుట్టిన యేడు నుంచి ఏ నక్షత్రము ఎన్ని సంవత్సరం ఉన్నదో, ఇప్పుడు ఏ నక్షత్రం ఎన్ని రోజులు జరుగునో వివరంగా తెలుపండి.

మీ నక్షత్రం పుష్యమి 3వపాదం, మీకు కర్కాటక రాశి, సింహలగ్నం. మీరు కింది పరిష్కారాలు పాటించండి. అన్నీ సర్దుకుంటాయి.

★ పెద్దవారికి గౌరవం ఇవ్వటం, మంచిగా మాట్లాడటం మొదటి పరిష్కారం.

★ కుడిచేతి చూపుడు వేలికి ధరించండి 2 కెరెట్స్ పుష్యరాగం.

★ కెంపు – కుడిచేతి వుంగరం వేలికి ధరించండి 2 కెరెట్స్

★ దక్షిణం పనికారాదు ఇల్లు ముఖం (అందులో వున్నారని తెలుస్తున్నది)

★ 2014 తర్వాత అంతా శుభం

★ కోపం, చిరాకు తగ్గించుకోండి

★ పర్సనల్ అపాయింట్‌మెంట్‌తో కలవండి. ■

మీ సందేహాలని క్లుప్తంగా (మనిషికి 1 ప్రశ్న మాత్రమే) ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి. (పుట్టిన తేదీ వివరాలు లేనివారు 108 లోగా ఒక సంఖ్య వ్రాసి పంపండి. ఇది ప్రశ్న పద్ధతి, మనిషికి ఒక్క ప్రశ్న మాత్రమే)

పేరు : ..............................
పుట్టిన తేదీ : ..............................
పుట్టిన సమయం : ........................
పుట్టిన వూరు (మండలం) : .............
ప్రశ్న : ..............................

పై వివరాలతో కూడిన లెటర్‌ను ఈ క్రింది అడ్రస్‌కు పంపండి...

'జాతకం' 'సూర్య' ఆదివారం
సూర్యసౌధ, ప్లాట్ నెం: 22,
రోడ్ నెంబర్: 5, జూబ్లీహిల్స్, హైదరాబాద్–33,
ఫ్యాక్స్: 040 2360 0024
sunday@suryaa.com

డా॥ ఈడుపుగంటి పద్మజారాణి
జ్యోతిష్య వాస్తు పండితురాలు,
ఫోన్: 8143383814.
www.padmajaastro.com

## రాశిఫలం

**24-2-2013 నుండి 2-3-2013**



**మేషం:** అశ్వని, భరణి, కృత్తిక 1వ పాదం
(చూ, చే, చో, లా, లీ, లూ, లే, లో, అ)

భార్య మూలంగా ధనలాభం. ఋణాలు వసూలు అవుతాయి. కులాంతర వివాహం గానీ, అన్య స్త్రీలతో పరిచయం గానీ ఏర్పడుతుంది. పిల్లల నుండి సహకారం లభిస్తుంది. ఆదాయం పెరుగుతుంది. చిరకాలంగా వేధిస్తున్న సమస్యలు పరిష్కారం అవుతాయి.



**వృషభం:** కృత్తిక 2, 3, 5 పా॥ రోహిణి 4వ పా॥ మృగశిర 1, 2 పా॥
(ఈ, ఊ, ఏ, ఓ, వా, వీ, వూ, వే, వో)

భాగస్వాములతో ఉన్న సమస్యలు చర్చల ద్వారా పరిష్కారం అవుతాయి. బ్యాకింగ్, ఫైనాన్స్ రంగంలో ఉన్నవారికి అన్నివిధాలుగా కలిసివస్తుంది. స్త్రీలకు ఉన్నత ఉద్యోగ అవకాశాలు వస్తాయి. విద్యార్థులు పోటీ పరీక్షల్లో విజయం సాధిస్తారు.



**మిథునం:** మృగశిర 3, 4 పా॥ అర్ధ, పునర్వసు 1, 2, 3 పా॥
(కా, కీ, కూ, ఖాం, జా, చా, కే, కో, హా)

జీవిత భాగస్వామికి అనారోగ్యం కారణంగా ఎడబాటు పెరుగుతుంది. కార్యాలయాలలో గొడవలు జరిగే అవకాశం ఉన్నది. శారీరక బాధలు కలుగవచ్చు. గుప్తరోగాలు బయటపడతాయి. మంచి వ్యక్తులతో సత్సంబంధాలు పెరుగుతాయి.



**కర్కాటకం:** పునర్వసు 4 పా॥ పుష్యమి. అశ్లేష
(హీ, హూ, హే, హొ, డా, డీ, డూ, డే, డో)

గృహంలో మార్పులు, చేర్పులు చేయరాదు. సంతానం అభివృద్ధికి ధనం ఖర్చు చేస్తారు. స్నేహితుల సహాయ సహకారాలు లభిస్తాయి. పదవీలాభం. స్థిరాస్తులు కొనుటకు ప్రయత్నం చేస్తారు.



**సింహం:** మఖ, పుబ్బ, ఉత్తర 1 పా॥
(మా, మీ, మూ, మే, మో, టా, టీ, టూ, టే)

దైవభక్తి పెరుగుతుంది. విదేశీ ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఉపాధ్యాయులకు గుర్తింపు లభిస్తుంది. అధికారంలో ఉన్న స్త్రీలతో విరోధం వస్తుంది. నిరుద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగం వచ్చే అవకాశం ఉన్నది. విదేశీ ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి.



**కన్య:** ఉత్తర 2, 3, 4 పా॥, హస్త చిత్త 1, 2 పా॥,
(టో, పా, పీ, పూ, షా, ణా, ఢా, పే, పో)

దూరప్రాంతంలో ఉన్న మిత్రుల సహకారంతో కొన్ని ముఖ్యమైన పనులు పూర్తిచేస్తారు. ఋణప్రయత్నాలు ఫలిస్తాయి. పెద్దమొత్తంలో ధనం చేతికి అందుతుంది. కుటుంబానికి దూరంగా ఉండాల్సివస్తుంది.



**తుల:** చిత్త 3, 4 పా॥ స్వాతి, విశాఖ 1, 2, 3 పా॥
(రా, రీ, రూ, రే, రో, తా, తీ, తూ, తే)

కంప్యూటర్ రంగంలో ఉద్యోగస్తులకు మంచి ఉపాధి అవకాశాలు వస్తాయి. బహుమతి రూపంలో విలువైన వస్తువులు కానుకగా వస్తాయి. గుప్త సంపద లభిస్తుంది.



**వృశ్చికం:** విశాఖ 4 పా॥, అనురాధ, జ్యేష్ట
(తో, నా, నీ, నూ, నే, నో, యా, యీ, యూ)

బంధుమిత్రులను కలుసుకుంటారు. క్రీడాకారులు పోటీలలో విజయం సాధిస్తారు. బంధుమిత్రుల నుండి అన్నివిధాలా ప్రోత్సాహం, సహకారం లభిస్తుంది. దగ్గరి బంధువుల వివామ బాధ్యత మీమీద పడుతుంది.



**ధనుస్సు:** మూల, పూర్వాషాడ, ఉత్తరాషాడ 1 పా॥
(యే, యో, బా, బీ, భూ, ధా, భా, ఢా, బే)

మేధావులకు ప్రభుత్వ గుర్తింపు లభిస్తుంది. ఆరోగ్య విషయంలో శ్రద్ధ అవసరం. వృత్తి వ్యాపారాల్లో ఆదాయం పెరుగుతుంది. కుటుంబంలో శుభకార్యాలు జరుగుతాయి. మీ కుటుంబంలో ఒకరికి మంచి ఉద్యోగం లభిస్తుంది.



**మకరం:** ఉత్తరాషాడ 2, 3, 4 పా॥, శ్రవణం, ధనిష్ట 1, 2 పా॥
(బో, జా, జీ, జూ, జో, ఖా, గా, గీ)

సినిమా, మీడియా రంగంలోని వారికి మంచి అవకాశాలు వస్తాయి. శరీరానికి సుఖం లేకపోవడం. రాజకీయ నాయకులకు పదవీ భంగం, స్థానభ్రంశం, బంధు విరోధం, గర్భసంబంధ రోగాలు.



**కుంభం:** ధనిష్ట 3, 4 పా॥ శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పా॥
(గూ, గే, గో, సా, సీ, సూ, సే, సో, దా)

శుభకార్యాల కోసం పెద్ద మొత్తంలో ధనవ్యయం. దూరప్రాంత ప్రయాణాలకు అవకాశం ఉన్నది. తండ్రికి అనారోగ్యం. ఇతరుల గురించి అనవసరంగా ఎక్కువ శ్రమపడవలసి వస్తుంది.



**మీనం:** పూర్వాభాద్ర 4 పా॥, ఉత్తరాభాద్ర, రేవతి
(దీ, దూ, శ్యాం, ఝా, థా, దే, దో, చా, చీ)

బాధ్యతలు పెరుగుతాయి. స్త్రీకి సంబంధించిన వ్యవహారాల్లో ఖర్చులు ఎక్కువగా ఉంటాయి. సకాలంలో రావలసిన ధనం చేతికి అందడం వలన మీ అవసరాలు తీరుతాయి. వివాహ శుభకార్యాలు నిశ్చయం అవుతాయి.